## 81. సూరహ్ అత్-తక్వీర్

سُوْرَةُ التَّكْوِيْر

అత్-తక్వీర్: Shrouding in Darkness, (అంధకారంలో) చుట్టివేయబడటం, మూయబడటం, కాంతిని కోల్పోవటం. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్ (బహుశా అవతరణలో ఏడవది). ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్‌నుండి తీసుకోబడింది. ఇది అంతిమ ఘడియను సూచిస్తోంది. 8-9 ఆయత్‌లలో అజ్ఞానకాలపు ముష్రిక్ అరబ్బులు తమ ఆడ శిశువులను పుట్టిన వెంటనే సజీవంగా మట్టిలో పూడ్చివేసే దారుణమైన సామాజిక దురాచారం పేర్కొనబడింది. ఇందులో **29** ఆయతులు ఉన్నాయి. ఈ సూరహ్‌లో పునరుత్థానదినపు దృశ్యం చూపబడింది. అందుకే దైవప్రవక్త ('స'అస) అన్నారు: "ఎవనికైతే పునరుత్థాన దినపు దృశ్యాన్ని చూడాలనిఉందో అతడు సూరహ్ అత్-తక్వీర్ (81), సూరహ్ అల్-ఇన్ఫితార్ (82) మరియు సూరహ్ అల్-ఇన్షిఖాఖ్ (84)లు ధ్యానంతో చదవాలి." (తిర్మిజీ', ముస్నద్ అ'హ్మద్; అల్బానీ 'స'హీ'హ్ అని ప్రమాణీకరించారు).

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

**1**. సూర్యుడు (అంధకారంలో) చుట్టివేయబడి, కాంతిహీనుడైనప్పుడు![1]

اِذَا الشَّمْسُ كُوِّرَتْ ①

**2**. మరియు నక్షత్రాలు (కాంతిని కోల్పోయి) రాలిపోవునప్పుడు!

وَاِذَا النُّجُوْمُ انْكَدَرَتْ ②

**3**. మరియు పర్వతాలు కదిలించబడినప్పుడు![2]

وَاِذَا الْجِبَالُ سُيِّرَتْ ③

**4**. మరియు నిండు సూడి ఒంటెలు, నిరపేక్షంగా వదిలివేయబడినప్పుడు!

وَاِذَا الْعِشَارُ عُطِّلَتْ ④

**5**. మరియు క్రూరమృగాలన్నీ ఒకచోట సమకూర్చబడినప్పుడు![3]

وَاِذَا الْوُحُوْشُ حُشِرَتْ ⑤

**6**. మరియు సముద్రాలు ఉప్పొంగి పోయినప్పుడు![4]

وَاِذَا الْبِحَارُ سُجِّرَتْ ⑥

---

1. పునరుత్థానదినమున సూర్యచంద్రులు చుట్టివేయబడతారు. ('స'హీ'హ్ బు'ఖారీ).
2. పర్వతాలు భూమి నుండి ఊడబెరికి ఏకిన దూదివలే గాలిలో ఎగురవేయబడతాయి. చూడండి, 20:105-107 మరియు 14:48.
3. చూడండి, 6:38.
4. ఈ ఆయత్‌కు ఈ విధంగా కూడా తాత్పర్యమివ్వబడింది: "లేక సముద్రాలలో అగ్ని జ్వాలలు

7. మరియు ఆత్మలు (శరీరాలతో) తిరిగి కలుపబడినప్పుడు![1]

وَإِذَا النُّفُوسُ زُوِّجَتْ ۝٧

8. మరియు సజీవంగా పాతిపెట్టబడిన బాలిక ప్రశ్నించబడినప్పుడు:

وَإِذَا الْمَوْءُودَةُ سُئِلَتْ ۝٨

9. ఏ అపరాధానికి తాను హత్యచేయబడిందని?

بِأَيِّ ذَنبٍ قُتِلَتْ ۝٩

10. మరియు కర్మపత్రాలు తెరువబడినప్పుడు![2]

وَإِذَا الصُّحُفُ نُشِرَتْ ۝١٠

11. మరియు ఆకాశం ఒలిచివేయబడినప్పుడు!

وَإِذَا السَّمَاءُ كُشِطَتْ ۝١١

12. మరియు నరకాగ్ని మండించబడినప్పుడు!

وَإِذَا الْجَحِيمُ سُعِّرَتْ ۝١٢

13. మరియు స్వర్గం దగ్గరకు తీసుకు రాబడినప్పుడు!

وَإِذَا الْجَنَّةُ أُزْلِفَتْ ۝١٣

14. ప్రతి ఆత్మ తాను చేసి తెచ్చిన కర్మలను తెలుసుకుంటుంది.

عَلِمَتْ نَفْسٌ مَّا أَحْضَرَتْ ۝١٤

15. అలాకాదు! నేను తొలగిపోయే నక్షత్రాల సాక్షిగా చెబుతున్నాను,

فَلَا أُقْسِمُ بِالْخُنَّسِ ۝١٥

16. (ఏవైతే) వేగంగా తిరుగుతూ కనుమరుగవుతున్నాయో![3]

الْجَوَارِ الْكُنَّسِ ۝١٦

17. మరియు గడచిపోయే రాత్రి సాక్షిగా!

وَاللَّيْلِ إِذَا عَسْعَسَ ۝١٧

18. మరియు ప్రకాశించే ఉదయం సాక్షిగా!

وَالصُّبْحِ إِذَا تَنَفَّسَ ۝١٨

---

చెలరేగినప్పుడు.''

1. దీనిని ఎన్నోవిధాలుగా వ్యాఖ్యానించారు, ఎక్కువగా సమ్మతమైనది: 'ఒకే ధర్మంవారు ఒక చోట జమచేయబడతారు. యూదులందరు ఒక చోట, క్రైస్తవులు ఒకచోట మరియు ముస్లింలు ఒకచోట.'

2. కర్మపత్రాలు మరణించిన రోజు మూయబడి పునరుత్థాన దినమున మరల తెరువబడతాయి. అప్పుడు కర్మపత్రాలు పుణ్యాత్ములకు కుడిచేతులలో మరియు పాపాత్ములకు ఎడమ చేతులలో ఇవ్వబడతాయి.

3. అల్-జవారి: నడిచేది, తిరిగేది. అల్-కున్నసి: దాక్కునేది, కనుమరుగయ్యేది.

إِنَّهُۥ لَقَوْلُ رَسُولٍ كَرِيمٍ ۝١٩

**19**. నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) గౌరవనీయుడైన సందేశహరుడు (తెచ్చిన) వాక్కు![1]

ذِى قُوَّةٍ عِندَ ذِى ٱلْعَرْشِ مَكِينٍ ۝٢٠

**20**. అతను (జిబ్రీల్) మహా బలశాలి, సింహాసన ('అర్ష్)[2] అధిపతి సన్నిధిలో ఉన్నత స్థానం గలవాడు!

مُّطَاعٍ ثَمَّ أَمِينٍ ۝٢١

**21**. అతని ఆజ్ఞలు పాటింపబడతాయి మరియు (అతను) విశ్వసనీయుడు!

وَمَا صَاحِبُكُم بِمَجْنُونٍ ۝٢٢

**22**. మరియు (ఓ ప్రజలారా!) మీ సహచరుడు పిచ్చివాడు కాడు![3]

وَلَقَدْ رَءَاهُ بِٱلْأُفُقِ ٱلْمُبِينِ ۝٢٣

**23**. మరియు వాస్తవంగా, అతను ఆ సందేశహరుణ్ణి (జిబ్రీల్‌ను) ప్రకాశవంతమైన దిఙ్మండలంలో చూశాడు.[4]

وَمَا هُوَ عَلَى ٱلْغَيْبِ بِضَنِينٍ ۝٢٤

**24**. మరియు అతను (ముహమ్మద్) అగోచరజ్ఞానాన్ని ప్రజలనుండి దాచేవాడు కాడు.

وَمَا هُوَ بِقَوْلِ شَيْطَٰنٍ رَّجِيمٍ ۝٢٥

**25**. మరియు ఇది (ఈ ఖుర్ఆన్) శపించ (బహిష్కరించ)బడిన షైతాన్ వాక్కు కాదు.

فَأَيْنَ تَذْهَبُونَ ۝٢٦

**26**. మరి మీరు ఎటు పోతున్నారు?

إِنْ هُوَ إِلَّا ذِكْرٌ لِّلْعَٰلَمِينَ ۝٢٧

**27**. ఇది (ఈ ఖుర్ఆన్) సర్వలోకాలకు ఒక హితోపదేశం.

لِمَن شَآءَ مِنكُمْ أَن يَسْتَقِيمَ ۝٢٨

**28**. మీలో, ఋజుమార్గంలో నడవదలచుకున్న ప్రతివాని కొరకు.

---

**1**. అంటే జిబ్రీల్ ('అ.స.) తెచ్చిన వాక్కు.

**2**. అల్-'అర్షు: సింహాసనం లేక విశ్వాధికారపీఠం. ఈ పదం అవతరణలో ఇక్కడ మొదటిసారి వచ్చింది. వివరాలకు చూడండి, 7:54.

**3**. చూడండి, 7:184. ఈ వాక్యం మక్కా వాసులతో చెప్పబడింది. ఇంకా విశదమయ్యే విషయం ఏమిటంటే దైవప్రవక్త ('స'అస) ఒక మానవుడు మరియు అల్లాహ్ (సు.తా.) ఎన్నుకొన్న ప్రవక్త.

**4**. చూడండి, 53:5 దైవప్రవక్త ('స'అస) జిబ్రీల్('అ.స.)ను రెండుసార్లు అతని నిజరూపంలో చూశారు. మొదటిసారి ఇక్కడ, రెండవసారి మేరాజ్ రాత్రిలో.

وَمَا تَشَاءُونَ إِلَّا أَنْ يَشَاءَ اللَّهُ رَبُّ الْعَالَمِينَ ۝٢٩

**29**. మరియు సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ తలచనంత వరకు, మీరు తలచినంత మాత్రాన ఏమీ కాదు.[1] (1/4)

## 82. సూరహ్ అల్-ఇన్ఫి'తార్

سُورَةُ الانفِطَار

అల్-ఇన్ఫి'తార్: The Cleaving, చీలిపోవుట, బీటలువారుట, బ్రద్దలగుట, పెళ్ళుమనుట, ప్రేలుట, పగులుట.ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. కొందరు దీనిని మొదటి మక్కా కాలపు సూరహ్ అని అంటారు, మరి కొందరు చివరి కాలపు సూరహ్ అంటారు. ఇందులో **19** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

إِذَا السَّمَاءُ انفَطَرَتْ ۝١

**1**. * ఆకాశం చీల్చబడినప్పుడు![2]

وَإِذَا الْكَوَاكِبُ انتَثَرَتْ ۝٢

**2**. మరియు నక్షత్రాలు చెదిరిపోయినప్పుడు!

وَإِذَا الْبِحَارُ فُجِّرَتْ ۝٣

**3**. మరియు సముద్రాలు పొంగి పొరలిపోయి నప్పుడు!

وَإِذَا الْقُبُورُ بُعْثِرَتْ ۝٤

**4**. మరియు సమాధులు పెళ్ళగింప (తెరువ) బడినప్పుడు!

عَلِمَتْ نَفْسٌ مَّا قَدَّمَتْ وَأَخَّرَتْ ۝٥

**5**. ప్రతి వ్యక్తికి తాను చేసి పంపుకున్నది మరియు వెనుక వదలిపెట్టింది అంతా తెలిసిపోతుంది.

يَا أَيُّهَا الْإِنسَانُ مَا غَرَّكَ بِرَبِّكَ الْكَرِيمِ ۝٦

**6**. ఓ మానవుడా! పరమదాత అయిన నీ ప్రభువును గురించి, ఏ విషయం నిన్ను ఏమరుపాటుకు గురిచేసింది?

الَّذِي خَلَقَكَ فَسَوَّاكَ فَعَدَلَكَ ۝٧

**7**. ఆయనే నిన్ను సృష్టించాడు, తరువాత ఎలాంటి లోపం లేకుండా నిన్ను తీర్చిదిద్దాడు మరియు నిన్ను తగిన ప్రమాణంలో రూపొందించాడు.

---

**1**. ఇటువంటి మరో ఆయత్ కోసం చూడండి, 76:29-30.

**2**. ఇది పునరుత్థానదినపు సూచన.